జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 1-8-2026 www.prajajyothinews.com పేజీలు : 8

**నల్గొండ, జూలై 31:**
ఇందిరమ్మ బీమా పథకానికి అడుగు ముందుకు పడడంలేదు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2వ తేదీ నుంచి అమల్లోకి తీసుకొస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినా అమలులో ఇప్పటికీ అడుగు ముందుకు పడలేదు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1.15 కోట్ల కుటుంబాలకు 5 లక్షల రూపాయల వరకు బీమా రక్షణ కల్పిస్తామని ప్రకటించిన ప్రభుత్వం దాదాపు రెండు నెలలు కావస్తున్నా అమలు చేసేందుకు మార్గదర్శకా లను విడుదల చేయలేదు. అర్హతలపై ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. దీంతో ఈ పథకం అమలుపై ప్రజల్లో సందే హాలు వ్యక్తమవుతున్నాయి. ఇదే తరహాలో గతంలో ప్రకటించిన 'రాజీవ్ యువ వికాసం' పథకం కూడా ప్రకటనలకే పరిమితమైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. గతేడాది జూన్ 2వ తేదీ నుంచి రాష్టంలో 6 వేల కోట్ల వ్యయంతో 5 లక్షల మంది నిరుద్యోగ యువతీ యవకులకు స్వయం ఉపాధి కల్పిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. 50 వేల నుంచి 4 లక్షల రూపాయల వరకు సబ్సిడీపై రుణాలు ఇప్పిస్తామని పేర్కొంది. రాష్ట్ర వ్యాప్తంగా 16,23,643 మంది వందలాది రూపాయలు వెచ్చించి దరఖాస్తు చేసుకున్నారు. జూన్ 2వ తేదీ నుంచి అమలు చేయకపోగా, తరచూ వాయిదా వేస్తూ వచ్చింది. అయితే ఈ పథకం ప్రారంభంపై ఇప్పటికీ ఎలాంటి ప్రకటనలు చేయకపోవడంతో నిరుద్యోగుల్లో నిరాశ నెలకొంది. దీంతో ఈ పథకం అటకెక్కినట్లేననే విమర్శలు వస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఇందిరమ్మ బీమా పథకం కూడా అదే బాట పడుతుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.






# ఇందిరమ్మ బీమా
# అమలెప్పుడు..?



## విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం

- సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్
- ఎస్సీ బాలుర గురుకులంలో ఆకస్మిక తనిఖీ

మిగతా 9లో...

## అందోల్ మైసమ్మకు 'కుమ్మరుల తొలి బోనం'

- దేవాలయంలో కన్నులపండువగా బోనాల మహోత్సవం
- బంగారు, వెండి పాత్రలొద్దు... మట్టికుండ బోనమే అమ్మవారికి ప్రీతి
- ఉత్సవంలో పాల్గొన్న కుమ్మరి సంఘాల ప్రతినిధులు



**చౌటుప్పల్, జులై 31 (ప్రజాజ్యోతి):** దండు మల్కాపురం లో గల శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయంలో కుమ్మర్ల తొలి బోనాల కార్యక్రమం శుక్రవారం వైభవంగా జరిగింది. స్థానిక కుమ్మర్ల ఉత్సవ కమిటీ చైర్మన్ మల్కాజిగిరి అంజయ్య ఆధ్వర్యంలో...

మిగతా 7లో...



## రోడ్డు వేయండి సార్....
### రెండేళ్లుగా అసంపూర్తి రోడ్డు పనులు

- కంకర రోడ్డుపై నరక ప్రయాణం
- దుమ్ము, ధూళితో శ్వాసకోశ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్న జనం

మిగతా 6లో...

## పోచంపల్లి ఇకత్ కళకు ముగ్ధులైన ఫ్యాషన్ విద్యార్థులు



భూదాన్ పోచంపల్లి, జూలై 31: హైదరాబాద్‌కు చెందిన యు ఆర్ ఎక్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీలో ఫస్ట్ ఇయర్ ఫ్యాషన్ డిప్లొమా చదువుతున్న 30 మంది విద్యార్థులు శుక్రవారం పోచంపల్లిని సందర్శించారు. ఈ సందర్భంగా కళా పునర్వి, టూరిజం పార్క్‌తో పాటు పోచంపల్లి చేనేత మ్యూజియాన్ని సందర్శించి, స్థానిక చేనేత గృహాలను పరిశీలించారు.విద్యార్థులు పోచంపల్లి ప్రసిద్ధ ఇకత్ చేనేత కళ, నూలు తయారీ, రంగుల అద్దకం, వస్త్రాల నేయడం వంటి ప్రక్రియలను ప్రత్యక్షంగా పరిశీలించి చేనేత రంగంపై అధ్యయనం చేశారు. ఈ పర్యటన ద్వారా సంప్రదాయ చేనేత కళాకారుల పనితీరు, వారసత్వ కళల విశిష్టత గురించి అవగాహన పొందారు.ఈ కార్యక్రమంలో యు ఆర్ ఎక్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ ఫ్యాషన్ డైరెక్టర్ అరవింద్ సోని, ఊర్వశి సోని విద్యార్థులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలతో నేరాలకు చెక్

**- గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి**
**- నేరాల నియంత్రణకు ఎంతగానో దోహదం**
**- చౌటుప్పల్ డీఎస్పీ మధుసూదన్ రెడ్డి**



**చౌటుప్పల్, జూలై 31 ( ప్రజా జ్యోతి ):** గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాలను సమర్థంగా నియంత్రించవచ్చని, ప్రజల భద్రతకు అవి ఎంతగానో దోహదపడతాయని చౌటుప్పల్ డీఎస్పీ మధుసూదన్ రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ మండలంలోని చిన్నకొండూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ... గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల అదుపునకు సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలోనే కాకుండా, ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల ఆవరణలో, ఇళ్లలో మరియు వ్యాపార సముదాయాలు, షాపులలో తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కెమెరాల నిఘా ఉంటే నేరస్థులు తప్పు చేయడానికి భయపడతారని, ఒకవేళ నేరం జరిగినా నిందితులను త్వరగా పట్టుకోవడానికి ఇవి పోలీసులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో సీఐ మన్మథ కుమార్, ఎస్సై కృష్ణ మాల్, స్థానిక సర్పంచ్ తీగుళ్ళ చంద్రయ్యతో, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## సిఐ, ఎస్సైలకు సన్మానం



రామన్నపేట, జూలై 31 (ప్రజా జ్యోతి):రామన్నపేట పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ మొలుగూరి రవిని మరియు సబ్ ఇన్స్పెక్టర్ గోపతి సతీష్ ని సిరిపురం మాజీ సర్పంచ్ అప్పం లక్ష్మీ నర్సు మరియు రామన్నపేట మండల పద్మశాలి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని, చట్ట పరిరక్షణలో పోలీస్ శాఖకు అన్ని విధాలుగా సహకరిస్తామని నాయకులు హామీ ఇచ్చారు.

# మానవత్వం చాటుకున్న"కమ్మ సేవా సమితి"

**- ప్రమాద బాధితురాలికి రూ.87,500 ఆర్థిక సాయం**



**హాలియా,జూలై31(ప్రజా జ్యోతి):** ఇటీవల జరిగిన దారుణ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి,భారీగా పెరిగిన వైద్య ఖర్చులను భరించలేక నరకయాతన అనుభవిస్తున్న అనుమల మండలం ఆలీనగర్‌కు చెందిన నిరుపేద రావిళ్ళ శ్రీదేవి కుటుంబానికి అనుమల మండల కమ్మ సేవా సమితి కొండంత అండగా నిలిచింది.శుక్రవారం బాధితురాలి నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సేవా సమితి ప్రతినిధులు రూ. 87,500 నగదు సహాయాన్ని ఆమె కుటుంబ సభ్యులకు ఆత్మీయంగా అందజేశారు.ఈ సందర్భంగా కమ్మ సేవా సమితి అధ్యక్షుడు రావిళ్ళ చెన్నయ్య మాట్లాడుతూ ప్రమాదంలో గాయపడి ఆసుపత్రి పాలైన శ్రీదేవి చికిత్స నిమిత్తం నిరుపేద కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక దుస్థితి తమ దృష్టికి వచ్చిందని తెలిపారు.బాధితురాలికి తక్షణ సాయం అందించేందుకు సమితి సభ్యులందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ మొత్తాన్ని సేకరించినట్లు వివరించారు. ప్రమాదం వల్ల దిక్కుతోచని స్థితిలో పడిన నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం కూడా మానవతా దృక్పథంతో స్పందించి,అన్ని విధాలా ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచేందుకు ముందుకు వచ్చిన కమ్మ సేవా సమితి సభ్యులు పేలపూడి బాలకృష్ణ,విరిగినేనిబబ్బి,నారాయణరావు,జంపాలఅనంతయ్య,శివకోటి వీర్రాజు, చౌదరి శీను,కోటపాటి మధుబాబు,రిమ్మలపూడి రామకృష్ణ,జంపాల దుర్గారావు, బిక్కిని వెంకట్రావు,నర్సింగ్ వెంగళరావు,చెరుకూరి నరేంద్ర తదితరులు ఉన్నారు.

## రిటైర్డ్ వీఆర్వో కోట నారాయణ రెడ్డికి ఘన నివాళులర్పించిన- సంతోష్ రెడ్డి

**మోతె, జూలై 31 (ప్రజా జ్యోతి):** మోతె మండలం లోని రావిపహాడ్ గ్రామానికి చెందిన రిటైర్డ్ వీఆర్వో కోట నారాయణ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా ఆయన పార్థివదేహాన్ని మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన వారు, కోట నారాయణ రెడ్డి సేవలను స్మరించుకుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని కలిగి ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,



కార్యకర్తలు పాల్గొని కోట నారాయణ రెడ్డి పార్థివదేహానికి నివాళు లర్పించారు.

# అందోల్ మైసమ్మకు 'కుమ్మరుల తొలి బోనం'

**- దేవాలయంలో కన్నులపండువగా బోనాల మహోత్సవం**
**- బంగారు, వెండి పాత్రలొద్దు... మట్టికుండ బోనమే అమ్మవారికి ప్రీతి**
**- ఉత్సవంలో పాల్గొన్న కుమ్మరి సంఘాల ప్రతినిధులు**



**చౌటుప్పల్, జూలై 31 ( ప్రజా జ్యోతి ):** దండు మల్కాపురం లో గల శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయంలో కుమ్మర్ల తొలి బోనాల కార్యక్రమం శుక్రవారం వైభవంగా జరిగింది. స్థానిక కుమ్మర్ల ఉత్సవ కమిటీ చైర్మన్ మల్కాజిగిరి అంజయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఈ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కుమ్మరి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఏదుకొండల వెంకటేశం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్ లు పాల్గొని మాట్లాడారు. గ్రామంలో కుమ్మరులు ఐక్యంగా ఇంతటి పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషదాయకమన్నారు. అమ్మవారికి మట్టి కుండల్లోనే నైవేద్యం సమర్పించాలని, బంగారు లేదా వెండి పాత్రల్లో సమర్పించడం సరికాదని స్పష్టం చేశారు. ఆందోల్ మైసమ్మ దేవాలయంలో కుమ్మర్లకే పూజారులుగా అవకాశం కల్పించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాడూరు వెంకటేశం, ప్రధాన కార్యదర్శి దారిపల్లి ప్రవీణ్ కుమార్, కోశాధికారి తాడూరి ఆంజనేయులు, మండల అధ్యక్షుడు సిలువేరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పోలేపల్లి ముత్తయ్య, సిలువేరు లింగస్వామి, కౌన్సిలర్ పోలేపల్లి లక్ష్మీ ముత్తయ్య, సర్పంచులు తిగుళ్ల చంద్రయ్య, చిలువేరు లక్ష్మయ్య, ఉప సర్పంచ్ మల్కాజిగిరి కృష్ణ, గ్రామ అధ్యక్షుడు మల్కాజిగిరి నరసింహ, ఉపాధ్యక్షుడు చిలువేరు చిన్న బుచ్చయ్య, గౌరవ అధ్యక్షులు మల్కాజిగిరి బాబు, కాశయ్య, గణేష్, మల్లేష్‌లతో పాటు గ్రామ కుమ్మరులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పచ్చదనంతోనే ఆరోగ్యకర సమాజం

- నేలపట్లలో ఈత, తాటి మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు, అధికారులు
- పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిదీ: సర్పంచ్ వసంత నాగేష్ గౌడ్



**చౌటుప్పల్, జులై 31 ( ప్రజా జ్యోతి ):** పరిసరాల పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని నేలపట్ల సర్పంచ్ వసంత నాగేష్ గౌడ్ పిలుపునిచ్చారు. గ్రామంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆయన ఈత, తాటి మొక్కలను నాటారు. నాటిన ప్రతీ మొక్కనూ సంరక్షించి, చెట్టుగా ఎదిగేలా చూడాల్సిన బాధ్యత గ్రామ ప్రజలపై ఉందన్నారు. పచ్చదనం పెరిగితేనే ఆరోగ్యకరమైన వాతావరణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎక్సైజ్ ఎస్ఐ, గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వరూప, వార్డు సభ్యులు దబ్బటి ఉపేందర్ గౌడ్, పాలమాకుల కవిత నర్సింగ్, పాలమాకుల నవ్య నరసింహ, బూడిద లింగస్వామి, చిప్పిడి సంజీవరెడ్డి, చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షుడు కోడం రాములు, మాజీ ఉపసర్పంచ్ పాలమాకుల యాదయ్య, గౌడ సంఘం అధ్యక్షుడు వెంకటయ్య, బీఆర్ఎస్ అధ్యక్షుడు పబ్బతి ఆంజనేయులు, నాయకులు దబ్బటి కృష్ణయ్య, పబ్బు నరసింహ, తడక ఆంజనేయులు, పొట్లపల్లి అంజయ్య, మొహబ్బత్ శంకరయ్య, పబ్బు మహేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పాఠ్యపుస్తక రచయిత డా. చిన్నబాబుకు సన్మానం



**రామన్నపేట, జులై 31 (ప్రజా జ్యోతి):** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రామన్నపేటలో భౌతిక శాస్త్ర విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న డా. జోగు చిన్నబాబు తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా మండలి ప్రథమ సంవత్సరం భౌతిక శాస్త్ర పాఠ్యపుస్తక రచయితగా సేవలందించిన సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం మాట్లాడుతూ, డా. చిన్నబాబు కళాశాలలో అకాడమిక్ కోఆర్డినేటర్‌గా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించడంతో పాటు వివిధ విశ్వవిద్యాలయాల సిలబస్ రూపకల్పన కమిటీలలో సభ్యునిగా విశిష్ట సేవలు అందిస్తున్నారని తెలిపారు. గత సంవత్సరం తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా మండలి సబ్జెక్ట్ కమిటీ సభ్యునిగా ప్రథమ సంవత్సరం భౌతిక శాస్త్ర పాఠ్యపుస్తక రచనలో కీలక పాత్ర పోషించడం కళాశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. అలాగే గతంలో తెలుగు అకాడమీ ఆధ్వర్యంలో డిగ్రీ స్థాయి భౌతిక శాస్త్ర పాఠ్యపుస్తకాల రచనలోనూ డా. చిన్నబాబు విశేష కృషి చేశారని కొనియాడారు. అధ్యాపక వృత్తిలో పరిపాలనా బాధ్యతలతో పాటు అకడమిక్ రంగంలో మరిన్ని నాణ్యమైన పుస్తకాలను రచించి విద్యారంగానికి సేవలందించారని తెలియజేశారు. డా. జోగు చిన్నబాబు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుపై పూర్తి శ్రద్ధతో కృషి చేసి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నడిగూడెం మండలానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం

# ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి మండల ప్రజల ఘన కృతజ్ఞత

-నడిగూడెం--మోతే వరకు కొత్త ఆర్టీసీ బస్సు సేవ ప్రారంభం

-మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి పాలాభిషేకంతో కృతజ్ఞతలు

-బస్సు సౌకర్యాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసీ చైర్‌పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ పిలుపు

-నడిగూడెం నుంచి మోతే వరకు బస్సులో ప్రయాణించిన ప్రజాప్రతినిధులు

-విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, మహిళలకు రవాణా సౌకర్యం మరింత సులభం



**నడిగూడెం, జులై 31 ,ప్రజా జ్యోతి:** నడిగూడెం మండల ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఆర్టీసీ బస్సు సౌకర్యం అందుబాటులోకి రావడంతో మండలవ్యాప్తంగా ఆనందం వ్యక్తమైంది. ప్రజల చిరకాల కోరిక నెరవేరడంతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి మండల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ పాల్గొని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వేపూరి తిరుపతమ్మ సుధీర్ మాట్లాడుతూ, నడిగూడెం మండల ప్రజల రవాణా సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రత్యేక చొరవతో కోదాడ డిపో నుంచి నడిగూడెం మీదుగా మోతే వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించడం అభినందనీయమన్నారు. ఈ బస్సు సేవతో విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు, ఉద్యోగులు తమ విధులకు, రైతులు మార్కెట్ యార్డులకు, మహిళలు ఆసుపత్రులు మరియు ఇతర అవసరాల కోసం సులభంగా ప్రయాణించే అవకాశం కలిగిందన్నారు. ఆర్టీసీ బస్సు ప్రయాణం సురక్షితమైనదని, తక్కువ ఖర్చుతో అందరికీ అందుబాటులో ఉండే ప్రజా రవాణా వ్యవస్థ అని పేర్కొన్నారు. బస్సు వెళ్లే గ్రామాల ప్రజలు ఈ సౌకర్యాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని, ప్రయాణికుల ఆదరణ పెరిగితే భవిష్యత్తులో మరిన్ని బస్సు సర్వీసులు వచ్చే అవకాశముందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, మండల ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేర్చిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంత అభివృద్ధిలో రవాణా సౌకర్యం కీలకమని, ఈ బస్సు సేవతో విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయ రంగాలకు మరింత ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. అనంతరం ప్రజాప్రతినిధులు, నాయకులు నడిగూడెం నుంచి మోతే వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణించి ప్రయాణికులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. కొత్త బస్సు సర్వీస్ పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు భూత్కూరి వెంకటరెడ్డి, వేల్పూల సోమయ్య, కంభంపాటి సరిత--చైతన్య, ఉపసర్పంచ్ ఎలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు దున్నా లింగయ్య, బాణాల సతీష్ కుమార్, కాసాని మాధవి--గోపీనాథ్, కాంగ్రెస్ నాయకులు బాణాల నాగరాజ్, చిల్లంచర్ల సత్యనారాయణ, గుండు విజయరామారావు, పుట్ట చంద్రయ్య, పాతకోట్ల రాము, షేక్ మౌలానా, యలక శ్రీనివాస్ రెడ్డి, పల్లపు గోపాల్, అక్రమ్, వీరాచారి, దుర్గా, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# దోమల మందు పిచికారి చేయించిన మున్సిపల్ చైర్మన్, కమిషనర్





**చందూరు జూలై 31( ప్రజా జ్యోతి):** చందూరు మున్సిపాలిటీలో గత నాలుగు రోజులుగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ మల్లేశం ఆధ్వర్యంలో మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో దోమల మందు పిచికారి చేయించడం జరిగింది. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో పారిశుద్ధ్య పనులు చేపడుతున్నామని, పరిసరాలను మాతోపాటు మున్సిపాలిటీ ప్రజల భాగస్వామ్యంతోనే పారిశుద్ధ్యం వైపు అడుగులు వేస్తున్నామని, రోడ్లన్నీ పరిశుభ్రంగా ఉండాలి అంటే ప్రజల యొక్క భాగస్వామ్యం ముఖ్యమని, ప్రజలందరూ సహకరించి పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. వర్షాకాలం రీత్యా పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే అంటువ్యాధులు సోకే ప్రమాదం ఉంది కాబట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా దోమల బారి నుండి మనకు మనం రక్షించుకోవాలంటే మన ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు మరియు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు..

# బెల్ట్ షాపుల నిషేధానికి గ్రామసభ ఏకగ్రీవ తీర్మానం



**రామన్నపేట, జులై 31 (ప్రజా జ్యోతి):** ఆగస్టు 1 నుండి బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాన్ని నిషేధిస్తూ సిరిపురం గ్రామసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఈ తీర్మానాన్ని సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రామన్నపేట సిఐ, ఎస్సై, ఎక్సైజ్ అధికారులకు అందజేశారు. నిషేధాన్ని ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మూడుదుడ్ల అనూష రమేష్, వార్డు సభ్యులు జెల్ల సూర్య కళ శ్రీనాథం, గాదె శంకరయ్య, కూనూర్ రమేష్, పున్న వెంకటేశం, పగడాల లక్ష్మి, మోటె స్వామి, కంకల అర్జున మల్లేశం, కట్ట భాను శ్రీ, సతీష్ రెడ్డి, గాదె యాదగిరి, గుంటోజు కృష్ణమాచారి, సంగిశెట్టి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల సాధనకై ఆగస్టు 10న దేశవ్యాప్తంగా 'జైల్ భరో' విజయవంతం చేయాలి

**-సీపీఎం నాయకులు భూక్యా పాండు నాయక్, మాలోతు బాలు నాయక్ పిలుపు**



**మఠంపల్లి, జూలై 31 (ప్రజా జ్యోతి):** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక, కర్షక,రైతు,కూలీ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆగస్టు 10న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న 'జైల్ భరో' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్, మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్ పిలుపునిచ్చారు.మఠంపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశం అనంతరం జైల్ భరో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించి వారు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ-బీజీఆర్ఏజీ చట్టం గ్రామీణ పేదల పని హక్కును కాలరాసిందని తీవ్రంగా విమర్శించారు.ప్రభుత్వ బాధ్యతగా ఉన్న పని హక్కును కోటాలు,కఠిన నిబంధనలు,ఆర్థిక భారాల పేరుతో రాష్ట్రాలపై మోపుతూ కోట్లాది గ్రామీణ పేదలను నిరుద్యోగంలోకి నెట్టే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. నాటి ప్రజా వ్యతిరేక విధానాలను వెంటనే ఉపసంహరించుకుని,ప్రతి గ్రామీణ కుటుంబానికి ఏడాదికి కనీసం 200 రోజుల ఉపాధికి చట్టబద్ధ హామీ, జీవనానికి సరిపడే వేతనం, సకాలంలో కూలి చెల్లింపు, పని కోరిన ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించే వ్యవస్థను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.అలాగే, ఆహార భద్రతపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న దాడులను వెంటనే నిలిపివేయాలని,ప్రజా పంపిణీ వ్యవస్థను సార్వత్రికంగా అమలు చేసి ప్రతి కుటుంబానికి బియ్యం, గోధుమలు, పప్పులు, వంటనూనె, చక్కెర, ఉప్పు తదితర నిత్యావసర వస్తువులను అందించాలని కోరారు.అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు జాల తిరుపతయ్య, పొడిచెట్టు రాము, కె. వెంకటేశ్వర్లు, ఆర్. వినోద్ నాయక్, బానోతు చీనా, కె. కోటయ్య, నాగరాజు, బి.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం పద్మశాలి అన్నసత్రం కార్యదర్శిగా కొలను మధుసూదన్

**- ఏకగ్రీవంగా ఎన్నుకున్న సర్వసభ్య సమావేశం- నియామకం పట్ల పలువురి హర్షం**

**- భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తానన్న మధుసూదన్**



**చౌటుప్పల్, జూలై 31 ( ప్రజా జ్యోతి ):** అఖిల భారత భక్త మార్కండేయ పద్మశాలీల నిత్య అన్నసత్రం (శ్రీశైలం) నూతన కార్యదర్శిగా కొలను మధుసూదన్ ఎంపికయ్యారు. హైదరాబాద్‌లోని సంఘ కేంద్ర కార్యాలయంలో చిలువేరు కాశీనాథ్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు.సమైక్య కన్వీనర్ వర్కాల సూర్యనారాయణ చేసిన సిఫార్సు మేరకు మధుసూదన్‌ను సత్రం కార్యదర్శిగా నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన మధుసూదన్‌కు సంఘం ప్రతినిధులు, వివిధ ప్రాంతాల నాయకులు, సభ్యులు ఘనంగా అభినందనలు తెలిపారు. ఆయన నియామకం పట్ల గ్రామస్తులు, పద్మశాలి బంధువులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కొలను మధుసూదన్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన సంఘ పెద్దలు, తన ఎన్నికకు సహకరించిన వర్కాల సూర్యనారాయణ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీశైలానికి విచ్చేసే భక్తులకు అన్నసత్రం ద్వారా మెరుగైన సేవలు, సదుపాయాలు అందిస్తామని హామీ ఇచ్చారు. సత్రం అభివృద్ధితో పాటు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో పద్మశాలి సంఘం ముఖ్య నాయకులు, పలువురు ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

# నకిలీ డీఏపీ ఎరువుల తయారీ ముఠా గుట్టురట్టు

**-ఆరుగురు అరెస్ట్ -రూ.2 కోట్ల విలువైన సామగ్రి స్వాధీనం**




**హుజూర్ నగర్ జూలై 31(ప్రజా జ్యోతి):** హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని మఠంపల్లి మండలం రఘునాథపాలెం గ్రామంలో నకిలీ డీఏపీ ఎరువులు తయారు చేసి రైతులను మోసం చేస్తున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకుని, రూ.2 కోట్ల విలువైన నకిలీ ఎరువులు, తయారీ యంత్రాలు, వాహనాలు, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు కోదాడ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి తెలిపారు.శుక్రవారం హుజూర్‌నగర్ పోలీస్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో డీఏపీ ఎరువుల కొరతను ఆసరాగా చేసుకుని రైతులను మోసం చేయాలనే ఉద్దేశంతో ఈ ముఠా నకిలీ ఎరువుల తయారీకి పాల్పడిందన్నారు.ఈ నెల 15న మఠంపల్లి మండల వ్యవసాయ అధికారి బొలిశెట్టి శ్రీనివాస్కు అందిన సమాచారంతో మఠంపల్లి పోలీసులు రఘునాథపాలెం గ్రామంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపారి కొండేటి పిచ్చిరెడ్డి వద్ద నకిలీ డీఏపీ బస్తాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.దీనిపై కేసు నమోదు చేసి హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు, మఠంపల్లి ఎస్ఐ ప్రవీణ్ కుమార్, మేళ్లచెరువు ఎస్ఐ నవీన్ కుమార్ తదితరుల బృందం విచారణ చేపట్టగా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ఎనిమిది మంది సభ్యులతో కూడిన ముఠా ఈ అక్రమ వ్యాపారం నిర్వహిస్తున్నట్లు తేలిందన్నారు.ఈ కేసులో ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసి, ఒక డీసీఎం వాహనం, ఒక మారుతి ఎర్టిగా కారు, ఐదు సెల్‌ఫోన్లు, నకిలీ డీఏపీ బస్తాలు, తయారీ యంత్రాలు, సుమారు రూ.2 కోట్ల విలువైన సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందితులను త్వరలోనే అరెస్ట్ చేస్తామని చెప్పారు.రైతులు వ్యవసాయ శాఖ సూచించిన అధికారిక డీలర్ల వద్ద మాత్రమే ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేయాలని, అనుమానాస్పదంగా నకిలీ ఎరువుల విక్రయాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని డీఎస్పీ శ్రీనివాసరెడ్డి సూచించారు. రైతులను మోసం చేసే నకిలీ ఎరువుల అక్రమ వ్యాపారులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు.ఈ సమావేశంలో సీఐ చరమందరాజు, ఎస్ఐలు ప్రవీణ్ కుమార్, నవీన్ కుమార్, హనుమ నాయక్, ఐడీ పార్టీ సిబ్బంది శంభయ్య, నాగరాజు పాల్గొన్నారు.

# రెసిడెన్షియల్ స్కూల్, కాలేజీని పరిశీలించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్



**రామన్నపేట, జూలై 31 (ప్రజా జ్యోతి):** రామన్నపేట మండలం జనంపల్లి గ్రామంలోని తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ , కళాశాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశాల, కళాశాలలోని తరగతి గదులు, విద్యార్థుల వసతి గృహాలు, వంటశాల, భోజనశాల, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలు తదితరాలను పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న భోజనం, మౌలిక వసతులు, పారిశుద్ధ్య నిర్వహణపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని అదనపు కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణం కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. వసతి గృహాలు, పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థుల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించాలని అధికారులకుసూచించారు. విద్యార్థుల విద్యా ప్రగతిపై ప్రత్యేక దృష్టి సారించి, వారికి మెరుగైన సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం మంచినీటి సరఫరా, పంచాయతీరాజ్ ఏఈ, గృహనిర్మాణ శాఖ ఏఈలతో అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల పరిధిలో కొనసాగుతున్న పనుల పురోగతి, పెండింగ్ పనులు, ప్రజలకు అందుతున్న సేవలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.అనంతరం అదనపు కలెక్టర్ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి, విధులకు హాజరవుతున్న సిబ్బంది వివరాలను తెలుసుకున్నారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాములు, ఏఈలు ఆశిష్ రాఘవ, సందీప్, సురేష్, పంచాయతీ కార్యదర్శులు సైదిరెడ్డి, అయ్యప్ప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చెరువు కట్ట నిర్మాణంలో నాణ్యత లోపాలు.. సీపీఎం ఆందోళన



**భూదాన్ పోచంపల్లి, జూలై 31 (ప్రజాజ్యోతి):** పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న చెరువు కట్ట నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్ డిమాండ్ చేశారు. గురువారం సీపీఎం నాయకులు చెరువు కట్టను పరిశీలించారు.ఈ సందర్భంగా దుబ్బాక జగన్ మాట్లాడుతూ, నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో గ్రానైట్ రాళ్లతో నిర్మించిన గోడ కూలిపోయి మట్టి దెబ్బతిన్నదన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో చెరువు కట్టకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి నిర్మాణ పనుల్లో నాణ్యతను నిర్ధారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, కార్యదర్శివర్గ సభ్యులు ప్రసాదం విష్ణు, మంచాల మధు, పట్టణ కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య, వడ్డేపల్లి యాదగిరి, నాయకులు రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు చిన్నపంగి లచ్చయ్య మృతి



**పెన్ పహాడ్ జులై 31(ప్రజా జ్యోతి):** మండలపరిధిలోని చీదేళ్ల గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు సింగిల్ విండో డైరెక్టర్ అమరజీవి కామ్రేడ్ చిన్నపంగి లచ్చయ్య (79) అనారోగ్యంతో మృతి చెందినాడు. సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యుడు మడ్డి అంజిబాబు వారి దేహానికి ఎర్రజెండా కప్పి నివాళులుర్పించినారు. పుట్టింది పేదరికంలో నైనా పట్టింది ఎర్ర జెండా ఒకపక్క ఉమ్మడి కుటుంబాన్ని పోషించుకుంటూ మరోపక్క ఎర్రజెండా నీడలో నడుచుకుంటూ సభలు సమావేశాలు అనగానే అందరికంటే ముందుగా ఉండేవాడని వారి తండ్రి చిన్నపంగి గోపయ్య తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు వారి బాటలోనే తను నడుచుకుంటూ కార్యకర్తలకు అండగా ఉంటూ పదవులు అలాంటివి ఆశించకుండా ఇతరుల కోసం పనిచేసేవాడని వారు చేసిన త్యాగాలు మరుపు రానివ్వని పార్టీ కార్యకర్తలను తయారు చేయడంలో చురుకైన వాడని బి.యన్.రెడ్డి కోటా నుండి 100 మందికి ఇల్లు స్థలాలు ఇప్పించి అందులో ఇల్లు కట్టించడం జరిగింది. ఇతను సుందరయ్య కాలనీ సర్పంచ్ గా చేసినాడు వీరు చేసిన త్యాగం మరుపు మరపురానివి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ గుర్రం గోపాల్ రెడ్డి బొమ్మిరెడ్డి గోపిరెడ్డి ఇంద్ర పెల్లి తిరపయ్య శేషం గోపయ్య కొండమీది ఎల్లయ్య కొండమీది గోపయ్య చినపంగి గోపి స్వామి మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గీతన్నల చైతన్య యాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**భూదాన్ పోచంపల్లి, జూలై 31 (ప్రజాజ్యోతి):** గీతన్నల చైతన్య యాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం పట్టణ కేంద్రంలోని కంతమహేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు రాగిరు కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. గీత కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం చైతన్య యాత్రను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ పారిశ్రామిక సంఘం అధ్యక్షులు గునిగంటి మల్లేష్, తండ వెంకటేష్, మక్తల పోచయ్య, తంతరపల్లి వెంకటేష్, కట్కూరు సత్యనారాయణ, చెరుకు బిక్షపతి, చెరుకు అంజయ్య, బండి యాదగిరి, కొయ్యడ నరసింహ, ముప్పిడి శ్రీనివాస్, కట్కూరి పాండు, గడ్డం బాలరాజ్, చెరుకు బాలరాజ్, కాసుల కృష్ణ, నక్క శీను తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కుల పరిరక్షణకు అందరూ కృషి చేయాలి

**- ఇన్‌చార్జి ఎంపీవో యాదగిరి**




**భూదాన్ పోచంపల్లి, జూలై 31 (ప్రజాజ్యోతి):** మండలం మెహర్‌నగర్ గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులు, విధులు, సామాజిక సమానత్వం, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీవో యాదగిరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ హక్కులను తెలుసుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిలువేరు లక్ష్మయ్య, ఎంపీవో, ఆర్ఐ, వైద్యాధికారి, ఏఎస్సై, ఏఎన్ఎం, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

**ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి- ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి**



**మిర్యాలగూడ, జులై 31,( ప్రజాజ్యోతి ):** పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలంటే ప్రభుత్వ దవాఖానలను బలోపేతం చేయడం అత్యవసరమని, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేసి, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారంఐద్వా ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలోనిర్వహించిన సర్వే అనంతరం ఆమె మాట్లాడుతూ, ప్రజలకు అందాల్సిన వైద్య సేవలు అనేక చోట్ల సిబ్బంది కొరత, మందుల కొరత, పరికరాల లేమి కారణంగాపూర్తిస్థాయిలో అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆసుపత్రుల్లో రోగుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నప్పటికీ తగిన సంఖ్యలో వైద్యులు లేకపోవడంతో రోగులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందన్నారు. అవసరమైన పరీక్షల కోసం ప్రైవేట్ డయాగ్నస్టిక్ కేంద్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని, దీంతో పేద ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడుతోందన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, వృద్ధులకు ప్రత్యేక వైద్య సేవలు మరింత బలోపేతం చేయాలని, అత్యవసర విభాగాలు 24 గంటలు సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆసుపత్రుల్లో అవసరమైన అన్ని రకాల మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని, రక్తపరీక్షలు, స్కానింగ్, ఎక్స్‌రే, ఇతర నిర్ధారణ పరీక్షల కోసం ఆధునిక పరికరాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరిశుభ్రత, తాగునీరు, మరుగుదొడ్లు, రోగులకు పడకలు, ఫ్యాన్లు, తగినంత విద్యుత్, వేచివుండే షెడ్లు, తల్లిపాలు ఇచ్చే గదులు వంటి ప్రాథమిక సౌకర్యాలు మెరుగుపరచాలని అన్నారు. రోగులు, వారి సహాయకులతో గౌరవప్రదంగా వ్యవహరించేలా సిబ్బందికి తగిన సూచనలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న డాక్టర్లు, నర్సులు, సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. అవసరమైన మందులు, వైద్య పరికరాలు నిరంతరంఅందుబాటులో ఉంచాలి. అన్ని నిర్ధారణ పరీక్షలు ప్రభుత్వఆసుపత్రుల్లోనేఉచితంగానిర్వహించాలన్నారు. ఆసుపత్రుల లో పరిశుభ్రత, తాగునీరు, మరుగుదొడ్లు, పడకలు తదితర సౌకర్యాలు మెరుగుపరచాలన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ప్రత్యేక వైద్య సేవలు బలోపేతం చేయాలన్నారు. పేద ప్రజలకు ఉచిత, నాణ్యమైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థను మరింత పటిష్ఠం చేయాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేయాలని, లేకపోతే ప్రజలను సమీకరించి ఐద్వా ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని పాలడుగు ప్రభావతి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వ జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధన,జిల్లా కమిటీ సభ్యురాళ్లు మనుల అరుణ,కొంపెల్లి కౌసల్య, ఐద్వా నాయకులు సూదిని కళమ్మ,డి. లలిత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం

**-సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**

**-ఎస్సీ బాలుర గురుకులంలో ఆకస్మిక తనిఖీ**






**మిర్యాలగూడ, జులై 31,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను శుక్రవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మౌలిక వసతులు, పరిసరాల పరిశుభ్రత, విద్యార్థు లకు అందిస్తున్న సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ఆప్యాయంగా మమేకమై వారి విద్యాభ్యాసం, గురుకులంలో ఎదురవుతున్న సమస్యలు, అందిస్తున్న ఆహార నాణ్యత, మెనూ అమలు తీరుపై స్వయంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బందికి, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం విద్యాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు. ప్రభుత్వ అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోమండలవిద్యాశాఖఅధికారి ధర్మానాయక్,గురుకుల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అధికారులు పాల్గొన్నారు.



# దాతల సహకారం మారిన ప్రభుత్వ స్కూల్ రూపురేఖలు

**- అందుబాటులోకి గ్రంథాలయం,స్పోర్ట్స్ రూమ్, మెటీరియల్**






**మిర్యాలగూడ, జులై 31,( ప్రజాజ్యోతి ):** దాతల సహకారం, సర్పంచ్ పట్టుదలతో మిర్యాలగూడ మండలం యాదగార్పల్లి ప్రభుత్వ హైస్కూల్ చూపు రేఖలు మారిపోయాయి. పాఠశాలలో నిరుపయోగంగా శిథిలావస్థలో ఉన్న తరగతి గదులను సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక చొరవతో మరమ్మతులు చేయించి అందంగా పెయింట్ వేయించి లైబ్రరీగా స్పోర్ట్స్ రూమ్ గా తీర్చి దిద్దారు. దీంతోపాటు పాఠశాల గ్రౌండ్ కు అవసరమైన మట్టిని తెప్పించి చదును చేయించడం ద్వారా విద్యార్థులకు మెరుగైన క్రీడా వాతావరణాన్ని కల్పించారు. అదేవిధంగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గాయం ఉపేందర్ రెడ్డి విద్యార్థుల క్రీడాభివృద్ధి అవసరమైన స్పోర్ట్స్ మెటీరియల్ ను దాతృత్వంతో అందజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డిలను ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు లావూరి బాలు మాట్లాడుతూ విద్య కోసం చేసే ప్రతి సేవా సమాజ భవిష్యత్తుకు వేసే బలమైన పునాది అని అన్నారు. విద్య పట్ల గ్రామంలోని పాఠశాల పట్ల వారికున్న అంకితభావానికి నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్య కోసం పాఠశాల అభివృద్ధి కోసం ఏ అవసరం వచ్చిన తాను ముందుండి పరిష్కరిస్తానని తెలిపారు. మన ప్రభుత్వం పాఠశాలను బలపోతం చేసి ఆదర్శంగా నిలవాలని సూచిస్తుందని దానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు సర్కార్బడులను బలోపేతం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వెంకన్న, రామకృష్ణ, సురేష్, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# దొండపాడులో రైస్ మిల్లుపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ బృందం దాడులు



**చింతలపాలెం, జూలై 31 (ప్రజా జ్యోతి) :** చింతలపాలెం మండలం దొండపాడు గ్రామంలోని శివ సుబ్రహ్మణ్యేశ్వర మోడ్రన్ బిన్నీ రైస్ మిల్లులో శుక్రవారం నల్గొండ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ బృందం మెరుపు దాడులు నిర్వహించింది. సూర్యాపేట జిల్లాలో గత కొన్ని రోజులుగా కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) అక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించిన అధికారులు వరుసగా రైస్ మిల్లులను తనిఖీ చేస్తున్నారు. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో మిల్లులోని ధాన్యం నిల్వలను పరిశీలించగా ధాన్యం నిల్వల్లో 2,050.280 మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వలు తేడా ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఈ ధాన్యం విలువ సుమారు రూ.3.8 కోట్లుగా అధికారులు అంచనా వేశారు. నిల్వలకు సంబంధించిన రికార్డులను అధికారులు పరిశీలిస్తున్నారని, పూర్తి స్థాయి విచారణ అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో సీఐ గౌస్, డీసీఎస్ఓ ఎస్ఈఐ మోహన్‌బాబు, డీటీసీఎస్ రాజశేఖర్, ఆర్ఐసీఎస్ గిరిప్రసాద్, కృష్ణారెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు వేయండి సార్..... రెండేళ్లుగా అసంపూర్తి రోడ్డు పనులు

**-కంకర రోడ్డుపై నరక ప్రయాణం-దుమ్ము, ధూళితో శ్వాసకోశ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్న జనం**

**-త్వరితగతిన రోడ్డు పనులు చేపట్టాలని ప్రజల వేడుకలు**



**నాంపల్లి, జులై ,31(ప్రజా జ్యోతి):** మండల కేంద్రం నుండి కొండమల్లేపల్లి వరకుప్రధాన రహదారి నిర్మాణం అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ బేఖాతరుతనానికి సజీవ సాక్ష్యంగా మారింది. రోడ్డుపై కంకర పోసి ఏళ్ల గడుస్తున్నా పనులు ముందుకు సాగకపోవడంతో స్థానిక ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు, రోడ్డు వేయండి సార్ అని వేడుకుంటున్నారు. నిత్యం జరుగుతున్న ప్రమాదాలతో, దుమ్ము,ధూళితో ప్రజలు అల్లాడిపోతుంటే, సంబంధిత అధికారులు మాత్రం కనీసం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రెండేళ్ల క్రితం ఈ రహదారి విస్తరణ, మరమ్మతుల కోసం కాంట్రాక్టర్ కంకర రోడ్డు వేశారు. అంతే... ఆ తర్వాత రోడ్డు పనులను గాలికి వదిలేశారు. కనీసం తారు వేయడం గానీ, బిటి రోడ్డు పూర్తి చేయడం గానీ జరగలేదు.రోడ్డుపై తేలిన కంకర రోడ్డుపై పెద్ద పెద్ద కంకర రాళ్లు తేలి ఉండటంతో ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి ప్రమాదానికి గురవుతున్నారు.నిత్యం ప్రమాదాలు ఈ రోడ్డుపై ప్రయాణిస్తూ ఇప్పటివరకు పదుల సంఖ్యలో వాహనదారులు కిందపడి తీవ్ర గాయాల పాలయ్యారు. అధికారుల నిర్లక్ష్యమా...! కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా...! ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతోందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దుమ్ము, ధూళితో రోగాలు కంకర రోడ్డుపై వాహనాలు వెళ్తున్నప్పుడు భారీగా దుమ్ము రేగుతుండటంతో పక్కనే ఉన్న షాపుల యజమానులు, స్థానికులు శ్వాసకోశ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. కనీసం నడవడానికి కూడా వీలులేని పరిస్థితుల్లో ఈ రోడ్డు ఉంది. రెండు ఏళ్ల నుంచి ఇదే తిప్పలు...రోడ్డు ప్రమాదం జరిగి ప్రాణాలు పోతే తప్ప అధికారులు మరియు కాంట్రాక్టర్లు కండ్లు తెలుసుకోరా..అధికారులుస్పందించాలిఅధికారులు,ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి, రోడ్డు పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# పోచంపల్లి ఇకత్ కళకు ముగ్ధులైన ఫ్యాషన్ విద్యార్థులు





**భూదాన్ పోచంపల్లి, జూలై 31:** హైదరాబాద్‌కు చెందిన యు ఆర్ ఎక్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీలో ఫస్ట్ ఇయర్ ఫ్యాషన్ డిప్లొమా చదువుతున్న 30 మంది విద్యార్థులు శుక్రవారం పోచంపల్లిని సందర్శించారు. ఈ సందర్భంగా కళా పునర్వి, టూరిజం పార్క్‌తో పాటు పోచంపల్లి చేనేత మ్యూజియాన్ని సందర్శించి, స్థానిక చేనేత గృహాలను పరిశీలించారు.విద్యార్థులు పోచంపల్లి ప్రసిద్ధ ఇకత్ చేనేత కళ, నూలు తయారీ, రంగుల అద్దకం, వస్త్రాల నేయడం వంటి ప్రక్రియలను ప్రత్యక్షంగా పరిశీలించి చేనేత రంగంపై అధ్యయనం చేశారు. ఈ పర్యటన ద్వారా సంప్రదాయ చేనేత కళాకారుల పనితీరు, వారసత్వ కళల విశిష్టత గురించి అవగాహన పొందారు.ఈ కార్యక్రమంలో యు ఆర్ ఎక్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ ఫ్యాషన్ డైరెక్టర్ అరవింద్ సోని, ఊర్వశి సోని విద్యార్థులు పాల్గొన్నారు.


# మండల ప్రధాన కార్యదర్శిగా గాజుల జానకమ్మ నియామకం



**నార్కట్ పల్లి జూలై 31 ( ప్రజా జ్యోతి):** నార్కట్ పల్లి మండల కార్యదర్శి కార్యవర్గ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శిగా అక్కెనపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి గాజుల జానకమ్మ ఎన్నికయ్యారు. ఆమెను గ్రామ సర్పంచ్ నవ్య రాజు యాదవ్ శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మిడిదొడ్డి లక్ష్మమ్మ సైదులు, కార్యవర్గ సభ్యులు నడి కోటి జ్యోతి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ రిసెప్షన్ మహోత్సవంలో పాల్గొన్న

**- కీసర సంతోష్ రెడ్డి**



**మోతె, జూలై 31( ప్రజా జ్యోతి):** శుక్రవారం మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ చాంద్ పాషా కుమారుని వివాహ రిసెప్షన్ మహోత్సవంలో మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ హుస్సేన్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శివరంజన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు నందిగామ కృష్ణారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు మల్సూర్‌తో పాటు గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# దోమల మందు పిచికారి చేయించిన మున్సిపల్ చైర్మన్, కమిషనర్



**చండూరు, జులై,31(ప్రజా జ్యోతి):**
చండూరు మున్సిపాలిటీలో గత నాలుగు రోజులుగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ మల్లేశం ఆధ్వర్యంలో మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో దోమల మందు పిచికారి చేయించడం జరిగింది. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో పారిశుద్ధ్య పనులు చేపడుతున్నామని, పరిసరాలను మాతోపాటు మున్సిపాలిటీ ప్రజల భాగస్వామ్యంతోనే పారిశుద్ధ్యం వైపు అడుగులు వేస్తున్నామని, రోడ్లన్నీ పరిశుభ్రంగా ఉండాలి. అంటే ప్రజల యొక్క భాగస్వామ్యం ముఖ్యమని, ప్రజలందరూ సహకరించి పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. వర్షాకాలం రీత్యా పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే అంటువ్యాధులు సోకే ప్రమాదం ఉంది కాబట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా దోమల బారి నుండి మనకు మనం రక్షించుకోవాలంటే మన ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు మరియు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు..

# ప్రెసిడెన్సీ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ



**భువనగిరి, జులై 31(ప్రజాజ్యోతి):**
భువనగిరి పట్టణం లోని ప్రెసిడెన్సీ పాఠశాల లో ఘనంగా బోనాల పండుగ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగాప్రెసిడెన్సీ విద్య సంస్థ ల చైర్మన్ తీగల జయలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతీయ మరియు,గ్రామీణ సాంప్రదాయ పండుగ అయిన బోనాల పండుగను విద్యార్థులు,ఉపాధ్యాయులు,సిబ్బంది మరియు తల్లిదండ్రులు అత్యంత భక్తిశ్రద్ధలతో,ఉత్సాహంగా జరుపుకున్నారని అన్నారు. అదే విధంగా గ్రామ దేవతలను ఆరాధించే ఈ పవిత్ర ఉత్సవంలోవిద్యార్థులు అందంగా అలంకరించిన బోనాలను సమర్పించి అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్నారని తెలిపారు. అలాగే విద్యార్థులు సంప్రదాయ తెలంగాణ వస్త్రధారణలో మెరిసిపోతూ,పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారని పోతరాజుల నృత్యాలు అందరినీ అలరించగా, డప్పుల ధ్వనులతో పాఠశాల ప్రాంగణం మొత్తం తెలంగాణ సంస్కృతి సోయగాలతో కళకళలాడిందని తెలిపారు కుల మతాలకు అతీతంగా ప్రతి పండుగ ను ఎంతో భక్తి శ్రద్ధ లతో గత ఏండ్ల నుండి నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్ మణిపాల్ రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో

# 6, 7, 8 తరగతుల ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం



**రామన్నపేట, జూలై 31 (ప్రజా జ్యోతి) :**
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం జనం పెల్లి గ్రామంలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో 2026–27 విద్యా సంవత్సరానికి గాను 6వ, 7వ, 8వ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కె. నాగమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి గల విద్యార్థులు ఆగస్టు 3వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు ధనంపల్లిలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో దరఖాస్తులను సమర్పించాలని ఆమె కోరారు.దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు జిరాక్స్, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, బోనాఫైడ్ సర్టిఫికేట్ జిరాక్స్ కాపీలను తప్పనిసరిగా జత చేయాలని సూచించారు.దరఖాస్తు చేసిన విద్యార్థులకు ఆగస్టు 5వ తేదీ (బుధవారం) ఉదయం 10 గంటలకు తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల ప్రాంగణంలో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.అర్హత కలిగిన విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, నిర్ణీత గడువులోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కె. నాగమ్మ విజ్ఞప్తి చేశారు.

## ఇందిరమ్మ గృహ నిర్మాణాలు

# త్వరగా పూర్తి చేయాలి

**రైతులు పంట మార్పిడి చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్**




**కొత్తగూడ, జూలై 31ప్రజాజ్యోతి**
మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. మండలంలో పంట మార్పిడి విధానం కార్యక్రమంలో భాగంగా బానోతు బిచ్చ, బానోతు సుమన్ అనే రైతుల పొలాలను కలెక్టర్ సందర్శించారు. ప్రాజెక్టు వైవిధ్యం కింద అక్కడ జరుగుతున్న వ్యవసాయ పనులు, సాగు విధానాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు.

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ఆరా**
అనంతరం మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియను ఆమె పరిశీలించారు. లబ్ధిదారులు బంగారి సాంబలక్ష్మి, గట్టి సుగుణలతో నేరుగా మాట్లాడారు. ప్రభుత్వం అందించే సహాయాన్ని సద్వినియోగం చేసుకొని, గృహ నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని వారికి సూచించారు.గాంధీనగర్‌లోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థినిల విద్యా సామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థినులతో ముచ్చటించి వారి చదువుపై అభిప్రాయాలు, భవిష్యత్ లక్ష్యాలు, కార్యాచరణ ప్రణాళికల గురించి ఆరా తీశారు.ఈ పర్యటనలో స్థానిక అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యమ కెరటం రాలిపోయింది

**పెద్దన్న (పెద్ది )స్మృతులను నెమరు వేసుకున్న ఉద్యమ కారులు**



**నెల్లికుదురు. జులై 31,(ప్రజా జ్యోతి):**
నాయకుడు అంటే ఇలా ఉండాలి, నాల్గురిని సంపాదించుకోవాలి, పదిమంది మన వెంట రావాలని అంటారు పెద్దలు అలాంటి నాయకులలో ఒకరు పెద్దన్న “పెద్ది సుదర్శన్ రెడ్డి” తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర సాధనకై నీవు చేసిన కృషి త్యాగం నేడు గుర్తుచేసుకునే సమయం జ్ఞాపకాలను నెమరు వేసుకుంటున్నాం, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అంత్యక్రియలో పాల్గొని ఆయన మధురాస్మితులను నెల్లికుదురు మండలం లో నైనాల గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమా కారులు బి ఆర్ ఎస్ నాయకులు. ప్రస్తుత ఉప సర్పంచ్ పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్, చిర్ర శ్రీనివాస్ లు “ప్రజా జ్యోతి ప్రతినిధి”తో పంచుకుంటూ పెద్ది సుదర్శన్ రెడ్డి అంటే అమితామైన అభిమానం.పెద్ది సుదర్శన్ రెడ్డి మరణ వార్త ను జీర్ణించుకోలేక పోయాం,గత స్మృతులాలను ఆనాటి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన చిత్రాలను నెమరు వేసుకోని తన అభిమానని చాటుకొన్నారు.ఇక మీరు లేరని మరణ వార్త ఓరుగల్లు పోరు బిడ్డలు ఘుల్లుమని ఏడుస్తున్నరు.ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా లక్షలాదిమంది అభిమానులను చురగొన్న నాయకులలో నీవు ఉన్నావు కేసీఆర్ తర్వాత నీవే పెద్దన్న నీవంటూ నీలాంటివారు ఎవరూ లేరు పెద్దనాన్న అంటూ తన అభిమానాన్ని చాటుకు న్నారు.